కర్నూలు | నంద్యాల వార్త

17 జూలై 2025 గురువారం పేజీలు 4

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ఎయిర్ పోర్ట్‌లో.. భద్రతా కట్టుదిట్టం

: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, జూలై 16, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కర్నూలు ఎయిర్ పోర్ట్ లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్న సందర్భంగా తొలుత ముఖ్యమంత్రి కర్నూలు విమానాశ్రయానికి చేరుకోనున్నందున బుధవారం జిల్లా కలెక్టర్ ఎయిర్ పోర్ట్ లో ఏర్పాట్లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్పీ కి సూచించారు. ఎయిర్పోర్ట్ లో సేఫ్

రూమ్ ఏర్పాటు చేయాలని, మెడికల్ టీమ్ కూడా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఓర్వకల్లు పీహెచ్సి లో కూడా సేఫ్ రూమ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.. కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఇంచార్జి డిఎమ్హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డిటిసి శాంత కుమారి, అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయండి

: అధికారులు సమన్వయంతో పర్యటనను విజయవంతం చేయాలి

నంద్యాల, జూలై 16,ప్రభాతవార్తప్రతినిధి :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నందికోట్కూరు పర్యటన కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అలాగే అందికారు లందరు సమన్వయంతో పని చేసి పర్యటనను విజయవంతము చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులను అదేశించారు. నేడు నందికోట్కూరు నియోజక వర్గంలో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. అందులో బాగంగా అక్కడ ఏర్నాటు చేస్తున్న వసతుల గురించి జిల్లా యస్పి అదిరాజ్‌సింగ్‌రాణాతో కలిపి పరిశీలించారు. అక్కడ సభప్రాంగణము, అలాగే నీటిని విదుల చేసే చోట కలెక్టరు క్షుణంగా పరిశీలించారు. మాల్యాల గ్రామయంలో హంద్రీనీవా సుజలస్రవంతి ఎత్తిపోతలపథకము పంపింగ్ స్టేషన్ నందు ముఖ్యమంత్రి జలహారతి కార్యక్రమం నిర్వహించి నీటిని విడుదుల చేయనున్న సందర్భముగా పర్యటనకు సంబందించిముందస్తు ఏర్పాట్లు మరియు కట్టుదిట్టమైన భద్రత ఏర్నాట్లు పూర్తి చేయాలని కలెక్టరు అదేశించారు. యస్పి , జేసిలో కలిసిహెలిప్యాడ్ నీటి పంపింగ్ జలమారతీ సభాస్థలం మొదలగు ప్రాంతాలో కలెక్టరు విసృతంగా పర్యటించారు, ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటలు జరుగుకుండా కట్టుదిట్టమైనభద్రతా చర్యలు ఏర్నాట్లు చేయడముతో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లానుండి ప్రజాప్రతినిదులు ప్రజలుముఖ్యమంత్రి పర్యటనకు వస్తారని ఎలాంటి ట్రాపిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని యస్పినిఅదేశించారు.

మధ్యాహ్న భోజన పథకంపై.. అవినీతి మరకలు..!

- అప్రతిష్ట పాలైన నిర్వహణ
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ నిల్
- ఆడిందే ఆట పాడిందే పాటగా ఏజెన్సీల వ్యవహారం
- విద్యార్థులకు అందని మధ్యాహ్న భోజనం

బడిఈడు పిల్లలు విద్యకు దూరం కాకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వాలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారు. అయితే అమలులో మాత్రం మధ్యాహ్న భోజన పథకం అప్రతిష్ట పాలవుతోంది. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు పాల్పడుతున్న అక్రమాల వల్ల విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. చివరకు పిల్లలు నీళ్ళచారు, ఉడకని అన్నంతోనే కడుపు నింపుకుంటున్నారు. విద్యార్థుల ఆకలి తీర్చాల్సిన మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు ఆదాయాన్ని అందించే కల్పతరువుగా మారింది. మండలంలో మధ్యాహ్న భోజన పథకం అమలులో జరుగుతున్న అక్రమాలపై ప్రభాతవార్త కథనం

ప్యాపిలి జూలై 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పిఆర్ పల్లె గ్రామంలోని ప్రాథమిక, ప్రాదమి కోన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నీళ్ల సాంబార్ ను వడ్డించడం నిర్వా హకు లచేతివాటం అర్థమవు తుంది, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తినలేని విధంగా నీళ్ల సాంబార్ , ముద్దగా మారిన అన్నాన్ని వడ్డిస్తున్నారు. విద్యార్థులు భోజనాన్ని చూసినవారు మధ్యా హ్న భోజన ఏజెన్సీలపై శాపనా ర్థాలు పెడుతున్నారు . ఉన్నతా ధికారులు, ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ లోపంతోనే మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుందని ప్రజలు చెపుతు న్నారు. విద్యార్థుల కోసం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్ యం వహిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి మధ్యాహ్న భోజన పథకంను తనిఖీలు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన భోజ నాన్ని అందించి మధ్యాహ్న భోజన పథకం అప్రతిష్ట పాలు కాకుండ చూడాలని ప్రజలు కోరారు...

అడవి పందుల దాడితో పంట ధ్వంసం..!

కొత్తపల్లె, జూలై 16, ప్రభాతవార్తః

కష్టాన్ని నమ్ముకొని సేద్యం చిందించే అ్నదాతలకు అడుగడుగునా అగచాట్లు తప్పడం లేదు. ఇప్పటికే వర్షాలు లేక పంటలు ఎండుముఖం పడుతున్న తరుణంలో అరకొరగా నీరు ఉన్న రైతులు పంటను కాపాడుకోవడానికి ప్రయత్నచేస్తున్న తరుణంలో అటవీ ప్రాంత పరిసర గ్రామాల్లో సాగుచేసిన మొక్కజొన్న పంటలపై అడవి పందులు దాడిచేసి పంటను ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద గుమ్మడాపురం గ్రామసమీపంలో నాగేషులు అనే రైతు మూడు ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్నపంటపై బుధవారం తెల్లవారుజామున అడవిపందులు దాడిచేసి ధ్వంసం చేశాయి. అర ఎకరాపైనే ధ్వంసం చేశామని సుమారు రూ.30వేలు నష్టం వాటిల్లిందని రైతు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా రెండురోజులు పంటపై దాడిచేస్తు పూర్తి పంట ధ్వంసం అవుతుందని అడవి పందులు పంటల వైపు రాకు ండా అటవీశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

దేశం కోసం మధ్యవర్తిత్వం.. I-కె(వాక్) ర్యాలీ

నందికొట్కూరు,జూలై 16,ప్రభాతవార్త:

దేశం కోసం మధ్యవర్తిత్వం కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఏ.శోభారాణి 1-కె(వాక్)ర్యాలీని కోర్టు ఆవరణం నుండి పటేల్ సెంటర్ వరకు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేన్ న్యాయవాదులు, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, రెవెన్యూ, ఐసిడిఎస్,పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

అనంతరం జడ్జి మాట్లాడుతు సుప్రీమ్ కోర్టు, హైకోర్టు, జిల్లా కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర మంతట ర్యాలీలు చేస్తున్నారని, ఈ ప్రాంత ప్రజల అవగాహాన కొరకు 1-కె వాక్ చేస్తున్నామని,మధ్య వర్తిత్వం ద్వారాఆ ఎలాంటి ఖర్చు లేకుండా సమయం వృధా కాకుండా కక్షిదారుల యొక్క రాజీ నిర్ణయం మేరకు అప్పీలు లేని తీర్పులను పొందవచ్చని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మధ్యవర్తిత్వ శిక్షనా న్యాయవాదులు జె.వెంకట్రాముడు,ఎస్.విజయలక్ష్మి మద్యవర్తిత్వం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కూటమి పార్టీ మోసాలను ఎండగడదాం..

తుగ్గలి,జూలై 16,ప్రభాతవార్త:

మోసం గ్యారెంటీ నినాదంతో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ఎండగడుదామని పత్తికొండ మాజీ ఎమ్మేల్యే శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని వైయ్సార్సీపి సీనియర్ నాయకుడు శ్రీనువాసరెడ్డి స్వగృమాం నందు ఆ పార్టీ మండల కన్వీనర్ అట్టాల గోపాల్‌రెడ్డి అధ్యక్షతన వైయస్సార్సీపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పత్తికొండ మాజీ ఎమ్మేల్యే శ్రీదేవమ్మ హాజరయ్యారు. స్తానిక వైసిపి నాయకులు మోహన్‌రెడ్డి, చచంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షురాలు విజయలక్ష్మి ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మేల్యే మాట్లాడుతు రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగిన వైసిపి విజయం తథ్యమని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలను ఇచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన పథకాల వల్ల లబ్దిదారులు ఎంత నష్టపోయారో గడప గడపకు వెళ్ళి వివరిస్తామన్నారు.. వైసిపి కార్యకర్తలకు ఎప్పుడు ఏకష్టం వచ్చిన అండగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టానాగేష్, టిఎన్‌డి హుస్సేని, కొట్టాల వెంకట్రాముడు, శబాస్‌పురం హానుమంతు, నాగభూషణంరెడ్డి, రాతన మోహన్‌రెడ్డి, బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి, రాఘవరెడ్డిలతో పాటు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి

: పార్టీ సీనులకు తిక్కారెడ్డి విజ్ఞప్తి

కర్నూల్ హాస్పిటల్ జూలై 16 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయగలరు. పార్టీ శ్రేణులకు తిక్కారెడ్డి విజ్ఞప్తి.తేది 17072025న ఉమ్మడి (కర్నూలు నంద్యాల) జిల్లా పర్యటనకు విచ్చేయుచున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ శ్రేణులకు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈరోజు వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన తర్వాత రూ.3800 కోట్లతో హెచ్.యన్. యస్. యస్. ఆధునీకరణ చేపట్టిన తర్వాత నీటివిడుదలకై నందికోట్కూర్ నియోజకవర్గం, నందికొట్కూర్ మండలం, మల్యాల గ్రామమునకు మధ్యాహ్నం 1.00 గంటకు చేరుకుంటారనీ, అక్కడ జలహారతి అనంతరం నీటిని విడుదల చేస్తారనీ, ఆ తర్వాత 2.30 నిముషముల నుండి పబ్లిక్ మీటింగ్ ఉంటుందనీ తెలిపారు. ఈ పర్యటన కార్యక్రమలకు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన మంత్రిలు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రులు, మాజీ యం.యల్. ఎలు, మాజీ యం.యల్.సి.లు, నియోజకవర్గముల పార్టీ ఇన్చార్జీలు, తెలుగుదేశంపార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల,స్థాయిల కమిటీల నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, మండల, పట్టణ, నగర, అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్చార్జీలు, యం.పి.పి.లు, జడ్.పి.టి.సి సభ్యులు, పార్టీకి చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రామీణ వైద్యుల మహాసభ విజయవంతం

కర్నూల్ హాస్పిటల్ జూలై 16 ప్రభాతవార్త:

స్థానిక కర్నూలు నగరంలోని బిర్లా గేట్ పక్కన ఉన్న లక్ష్మీ కళ్యాణం మండపము నందు ఉమ్మడి కర్నూలు జిల్లా (కర్నూలు, నంద్యాల) గ్రామీణ వైద్యుల మహాసభ డా.కేజీ గోవిందరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగిందని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ టి.డి జనార్ధన్ మంత్రివర్యులు టి.జి భరత్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తీపాటి నాగరాజు పత్తికొండ శాసనసభ్యులు శాంబాబు గారు, పాణ్యం శాసనసభ్యులు గౌరుచరిత గుడివాడ మాజీ మేయర్ వరప్రసాదు ముఖ్య అతిథి జనార్ధన్ మాట్లా

డుతూ ఈరోజు గ్రామాల్లో గ్రామీణ వైద్యుల సేవలు చాలా ఉపయోగపడుతున్నాయని వారి సేవలు వినియోగించుకునేలా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తానని తెలియజేశారు మంత్రివర్యులు శ్రీ టీజీ .భరత్ మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ ప్రజలకు గ్రామీణ వైద్యులపైన అపారమైన నమ్మకం ఉంటుందని మీ సేవలు కచ్చితంగా ప్రభుత్వం వినియోగించుకునేలా మా వంతుగా సహకరిస్తామని తెలిపారు ఎమ్మెల్యే శ్యాం బాబు, గౌరు చరితలు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో గ్రామీణ వైద్యుల గురించి మాకు చక్కటి అవగాహన ఉందని అవకాశాన్ని బట్టి అసెంబ్లీలో కూడా మీ యొక్క సేవలను ప్రస్తావిస్తూ మీ గుర్తింపుకి మా వంతుగా కచ్చితంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.డాక్టర్ గోవింద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స చేస్తూ పేద ప్రజలకు సేవ చేస్తున్నారని, ఒక ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోనే దాదాపు 60 వేలకు పైగా గ్రామీణ వైద్యులు ఉన్నారని అవసరమైతే దేశావ్యప్తముగా ఉన్న ఆర్.ఎం.పి ల సమస్యల పరిష్కార సాధనకు సహకరిస్తామని సభాముఖంగా తెలిపారు

అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేయాలి..!

- మండల సర్వసభ్య సమావేశంలో మహిళా ప్రతినిధుల స్థానంలో భర్తలు సమావేశానికి హాజరు
- సర్వసభ్య సమావేశంలో ప్రోటోకాల్ పాటించని అధికారులు
- మహిళా ఎంపీటీసీ కోరం బుక్‌లో భర్తల సంతకం
- పట్టించుకోని అధికారులు

హాలహర్వి, జూలై16, ప్రభాతవార్త;

గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పని చేయాలని తహసీల్దార్ లక్ష్మినారాయణ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ప్రభుత్వం అభివృద్ధి పనులకు ఇంటి నిర్మాణాలకు ఉచిత ఇసుక ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని, అయితే పర్మీషన్ లేదని పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నారని సభ్యులు వాపోయారు. ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం ఇసుక తీసుకుంటే పర్మీషన్‌లేదని ట్రాక్టర్లను సీజ్ చేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం ఇంటి నిర్మాణం కోసం ఉచిత ఇసుక తీసుకుంటే అభ్యంతరం లేదన్నారు. అయితే కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఇంటి నిర్మాణం కోసమని, ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసమని హౌసింగ్ ఏఈ, పంచాయతీ రాజ్ ఏఈల నుంచి ఫేక్ అనుమతి పత్రాలను సృష్టించుకుని బయట ప్రయివేట్ వ్యక్తులకు కర్ణాటకకు ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు, ఇంటి నిర్మాణాలకు మాత్రమే ఉచిత ఇసుక తీసుకోవాలని సూచించారు. రీచ్‌లు ఉన్న చోటు మాత్రమే ఉచిత ఇసుక తీసుకోవాలన్నారు.

– భార్యల స్థానంలో భర్తలు..

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ నెట్టికంటమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎవరైతే ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ఉంటారో వారు మాత్రమే సమావేశానికి హాజరుకావాలని నిబంధన ఉంది. అయితే హాలహర్వి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అర్హత లేని వారు సమావేశంలో కూర్చోవడం పట్ల సభ్యులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కొంతమంది మహిళా ఎంపీటీసీలు, మహిళా సర్పంచుల స్థానంలో వారి భర్తలు సమావేశలకు హాజరవుతుండడం గమనార్హం. బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మహిళా ఎంపీటీసీ స్థానంలో వారి భర్తలు కోరం రిజిస్టర్ బుక్‌లో సంతకం చేయడం చర్చనీయాంశంగా మారింది. మహిళలు రాజకీయంగా ఎదగాలని ప్రభుత్వం మహిళలకు ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించింది. అయితే మహిళలు ఎన్నికల్లో గెలిచి ప్రజాప్రతినిధులు హాజరయ్యే అవకాశం లేకుండా పోతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్వసభ్య సమావేశంలో మహిళా ఎంపీటీసీ స్థానంలో కోరంబుక్‌లో భర్తలు సంతకాలు చేస్తున్నా సంబంధిత అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలో కొన్ని గ్రామాల్లో మహిళా సర్పంచులు ఉన్నారు. గ్రామాల అభివృద్ధి పనులు జరిగిన సమయంలో అభివృద్ధి నిధులు డ్రా చేసే సమయంలో చెక్‌బుక్, ఎంబుక్ రికార్డుల్లో మహిళా సర్పంచులకు బదులు వారి భర్తలు సంతకాలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మహిళా ప్రజాప్రతినిధులకు సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

పాడుపు సభ్యుల నుంచి లక్షలు ఎగనామం..!

: చూసిచూడనట్లు వదిలేసిన మెప్మా అధికారులు

: ఫిర్యాదులు వచ్చిన రహస్యంగా ఉంచుతున్న మెప్మా అధికార యంత్రాంగం

: లక్షలకు కుచ్చుటోపి పెట్టి వెళ్లిపోయిన కిలాడి లేడిపై అధికారులు చర్యలు తీసుకునేనా..

: అంతు చిక్కని అవినీతిలో రూ.46 లక్షలు టోకరా..?

ఆత్మకూరు,జూలై16,ప్రభాతవార్త:

పట్టణ పేదిరక నిర్మూలనలో బాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసే దిశగా పొదుపు సంఘాలను బలోపేతం చేసి మహిళలకు కావాల్సిన సబ్సీడి రుణాలు అందించే విదంగా బ్యాంకరులతో చర్చించి పొదుపు గ్రూపులకు లక్షలో రుణాలు ఇచ్చేనమ్మకాని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొందరు ఆర్పీలు పొదుపు గ్రూపు సభ్యులను అసరగా తీసుకోని ఏకంగా లక్షలో టోకరా పెట్టి ఆత్మకూరు మెప్మా కార్యాలయంలో కిలాడి మాయాలేడి పై మెప్మాకు ఫిర్యాదులు అందుతున్నాయి. పట్టణంలోని కిషన్ సింగ్ వీదిలో నివాసం ఉంటున్న పొదుపు మహిళలకు ఆర్పీగా బాధ్యతలు అప్పగిస్తే ఆ మహిళ అందరిని నమ్మించి రూ.46లక్షలు కొల్లగొట్టి పొరుగు జిల్లా అయిన కర్నూలు సమీపంలోని ఆదోని పట్టణంలో జల్సారాణిగా అవతారం ఎతింది. ఈ మాయలేడి అందరిపైన అక్రమకేసులు బనాయించి ఆమె కట్టాల్సిన లక్షల సొమ్మును ఎగనామం పెట్టి చివరకు మెప్మా అధికారులకే అంతు చిక్కని విదంగా ఆ కీలాడి మాయలేడి ప్రవర్తన అంత ఇంత లేదని చెప్పవచ్చు. కష్టపడి పనిచేసుకోని రుపాయి కూడ బెట్టుకోని పొదుపు సంఘంలో తమ పిల్లల భవిష్యత్ కోసం దాచుకున్న డబ్బులను ఖాతాలలో మాయం చేసి చివరకు మరో ఊరులో తమ జీవన శైలిని కొనసాగించడం ప్రారంభించింది. ప్రస్తుతం అవినీతి అక్రమాలు చేసిన వారిపై కఠినమైన చట్టాలను అధికారులు అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే లక్షలో అవినీతి చేసిన ఈ కీలాడి మాయలేడిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేస్తారా లేక ఆమెను అలాగే వదిలేసి నమ్ముకున్న పొదుపు సంఘాల మహిళలను వారి ఆర్థిక అభివృద్ధికి తోడుపడుతూ పట్టణ పేదరిక నిర్మూలనకు మెప్మా అధికారులు ఎంత వరకు చర్యలు తీసుకుంటారో అనే విషయాని తెలుసుకుందాం.

ఈ విషయంపై ఆత్మకూరు మెప్మా టిఎంసి వెంకటేశ్వర్లును ప్రభాతవార్త వివరణ కోరగా.. మెప్మా కార్యాలయంలో ఆర్పీగా పనిచేసిన ఆ మాయలేడి చేసిన లక్షల అవినీతి అక్రమార్కులు మా దృష్టికి రాలేదని తెలిపారు. ఆ కిలాడి మాయలేడిపై కేవలం ఒక పిర్యాదు రావడం జరిగిందన్నారు. ఆ అప్పు గ్రూపు సభ్యులే సరిదిద్దుకున్నట్లు వివరించారు. ఈ కీలాడిమాయలేడిపై పోలీసులకు పిర్యాదు చేసి ఆమె ఎక్కడా ఉన్న పేద ప్రజల నుంచి అక్రమంగా తీసుకున్న లక్షల సొమ్మును రికవరి చేసే విదంగా చొరవ తీసుకుంటామని టిఎంసి వెంకటేశ్వర్లు, సీఈఓ సుబ్బయ్య ప్రభాతవార్తతకు తెలియజేశారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి

: పార్టీ సీనులకు తిక్కారెడ్డి విజ్ఞప్తి

కర్నూల్ హాస్పిటల్ జూలై 16 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయగలరు. పార్టీ శ్రేణులకు తిక్కారెడ్డి విజ్ఞప్తి.తేది 17072025న ఉమ్మడి (కర్నూలు నంద్యాల) జిల్లా పర్యటనకు విచ్చేయుచున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ శ్రేణులకు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈరోజు వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన తర్వాత రూ.3800 కోట్లతో హెచ్.యన్. యస్. యస్. ఆధునీకరణ చేపట్టిన తర్వాత నీటివిడుదలకై నందికోట్కూర్ నియోజకవర్గం, నందికొట్కూర్ మండలం, మల్యాల గ్రామమునకు మధ్యాహ్నం 1.00 గంటకు చేరుకుంటారనీ, అక్కడ జలహారతి అనంతరం నీటిని విడుదల చేస్తారనీ, ఆ తర్వాత 2.30 నిముషముల నుండి పబ్లిక్ మీటింగ్ ఉంటుందనీ తెలిపారు. ఈ పర్యటన కార్యక్రమలకు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన మంత్రిలు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రులు, మాజీ యం.యల్. ఎలు, మాజీ యం.యల్.సి.లు, నియోజకవర్గముల పార్టీ ఇన్చార్జీలు, తెలుగుదేశంపార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల,స్థాయిల కమిటీల నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, మండల, పట్టణ, నగర, అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్చార్జీలు, యం.పి.పి.లు, జడ్.పి.టి.సి సభ్యులు, పార్టీకి చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

– రైతుకు రూ.50 వేలు ఆస్తినష్టం

మంత్రాలయం, జూలై16, ప్రభాతవార్త;

నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని రాఘవేంద్రపురంలో బుధవారం ప్రమాదవశాత్తు ఓ గడ్డివాము దగ్ధమయ్యింది. రైతుకు సుమారు రూ.50 వేలు ఆస్తినష్టం వాటిల్లింది. వివరాల మేరకు.. మీడికిలదిన్నె భీమయ్య అనే రైతు తమ

పశువులకు మేతకోసం ఐదు ఎకరాల వరిగడ్డిని కొనుగోలు చేసి నిల్వ ఉంచాడు. అయితే ఉదయం సమయంలో ప్రమాదవశాత్తు గడ్డివాములో మంటలు చెలరే

రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే తమదృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తాం..!

– తహసీల్దార్ రామాంజనేయులు

దేవనకొండ, జూలై16, ప్రభాతవార్త;

మండలంలోని రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ లక్ష్మిదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీఓ జ్యోతి మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆయాశాఖల అధికారులకు సూచించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో 22,084 మ ంది కార్డుదారులు ఉన్నారని, వీరందరికీ చౌక దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నాన్నారు. అలాగే 700 మంది కౌలు రైతులకు గానూ ఇప్పటివరకు 300 మందికి కౌలు కార్డులు అందించామన్నారు. విద్యుత్‌శాఖ ఏఈ రవీంద్ర మాట్లాడుతూ మండలంలో 6500 వ్యవసాయ బోర్లు ఉన్నాయని, వీరందరికీ 9 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఏఓ ఉషారాణి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి 35 వేల ఎకరాల్లో పత్తి, 26 వేల ఎకరాల్లో వేరుశనగతో పాటు వివిధ రకాల పంటలను సాగుచేశారన్నారు. త్వరలోనే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు విడుదల కానున్నాయన్నారు. పంచాయతీ రాజ్ ఏఈ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్ఆర్‌జీఎస్ నిధులతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల పనులు చేపడతామన్నారు. బేతపల్లి రోడ్డు అధ్వానంగా ఉండడంతో బీటీ రోడ్డుకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీమోహన్, పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఏపీఓ రాజునాయక్, సీడీపీఓ మద్దమ్మ, ఏపీఎం వెంకటరామిరెడ్డి, ఆర్ఐ విజయభాస్కర్, డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, సర్పంచులు అరుణ్‌కుమార్, భాగ్యమ్మ, మహేశ్వర్‌రెడ్డి, చిన్నరామప్ప, ఎంపీటీసీలు తిమ్మప్ప, శ్రీనివాసులు, మాదక్క, లక్ష్మిదేవి, పంచాయతీ కార్యదర్శులు రఫీ, రాముడు, శివశంకర్‌సింగ్, తులసి, మోహిని, సునీత తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల అంకితభావంతో పని చేయాలి

– ఎంపీడీఓ వరలక్ష్మి

హాలహర్వి, జూలై16, ప్రభాతవార్త;

సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల అంకితభావంతో పని చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కొత్తగా బాధ్యతలు చేపట్టిన సచివాలయ ఉద్యోగులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ సచివాలయ ఉద్యోగులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదే శించారు. ప్రభుత్వం చెప్పిన వివిధ సర్వేలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

బ్రహ్మణ సమ్మేళనం

ఆళ్లగడ్డ. జూలై 14,ప్రభాతవార్తః

బ్రహ్మణ చైతన్యవేదిక ఆధ్వర్యంలో ఆగష్టు 24న కడపలో బ్రహ్మణ సమ్మేళనం అలాగే వివాహ పరిచయ వేదికను బ్రహ్మణ చైతన్యవేదిక నిర్వహిస్తున్నామని బ్రహ్మణ చైతన్యవేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కెపివి సుబ్బారావు తెలిపారు. ఆళ్లగడ్డలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బ్రహ్మణులకు జరిగిన లబ్ది మరియు పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. సమకాలిక సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని బ్రహ్మణ సమస్యలపై చర్చ తరువాత బ్రహ్మణ వివాహ పరిచయ వేదిక నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్రహ్మణ తల్లిదండ్రులు పెళ్లికాని పిల్లల వివరాలను ఆగష్టు 20లోపు ఫోన్ నంబర్లకు వాట్సాప్ ద్వారా 9948664728, 9985620758కు పంపాలని తెలిపారు. బ్రహ్మణ బంధువులందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

పెద్దబావిలో గంగమ్మకు పూజలు

ఆస్పరి,జూలై 16,ప్రభాతవార్త:

మండల కేంద్రమైన ఆస్పరిలో బుధవారం స్తానిక పెద్దబావిలో గంగమ్మకు జిల్లా కేడీసిసి మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి పెద్దబావిలో ఉన్న అపరిశుభ్రతగా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పూడిక తీసివేశారు. దీంతో బావిలో ఊట ద్వారా నీరు రావడంతో గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. పుష్కలంగా నీరు రావడంతో గ్రామంలో తాగు నీటి సమస్య తీరుతుందని వారు తెలిపారు.

బి ఉప్పలూరు గ్రామంలో ట్యాంకర్ ద్వారా సాగునీటి సరఫరా

కొలిమిగుండ్ల, జూలై 16, ప్రభాతవార్తః

కొలిమిగుండ్ల మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయితీలో ఉన్న బి ఉప్పలూరులో తాగునీటి సమస్యను ఆ గ్రామ టిడిపి నాయకుల ద్వారా తెలుసుకొని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వెంటనే స్పందించి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను గ్రామ పంచాయితీ కార్యదర్శులకు వెంటనే ఆ గ్రామానికి ట్యాంకరు ద్వారా తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించడంతో అధికారులు వెంటనే స్పందించి ఆగ్రామానికి ట్రాక్టర్ వాటర్ ట్యాంకు ద్వారా గ్రామానికి తాగునీటిని సరఫరాచేశారు. గ్రామంలోని ప్రజలు తాగునీటి సమస్య తీర్చినందుకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

బిఎల్‌ఓలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

కొత్తపల్లె, జూలై 16, ప్రభాతవార్తః

బిఎల్‌ఓలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తహశీల్దార్ ఉమా రాణి సూచించారు. ఆమె బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశం నందు బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎన్నికల జాబితా నిర్వహణ ఏవిధంగా చేయాలనే కొత్తగా ఓటరు కార్డు కోసం ఎలా ధరఖాస్తు చేసుకోవాలని వాటికి కావాల్సిన ధృవీకరణ పత్రాలు ధరఖాస్తు ఫారం ఎలా పూర్తిచేయాలనే దరఖాస్తు ఎక్కడ పొందాలి ఎన్నికలపై ఓటర్లకు ఎలా అవగాహన కల్పించాలన్న విషయాలపై శిక్షణ నిర్వహించారు. నందికోట్కూరు ఎలక్షన్ డిటి మధుసుధాకర్, సీనియర్ అసిస్టెంట్ కళావతి, కొత్తపల్లె డిప్యూటి తహశీల్దార్ ఆరుణ, ఎలక్షన్ అపరేటర్ ఈశ్వర్, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

హరివరంలో సుపరిపాలనలో తొలి అడుగు

ఆళ్లగడ్డ, జూలై 16, ప్రభాతవార్తః

ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యలవాడ మండలంలోని హరివరం గ్రామంలో బుధవారం టిడిపి బూత్ కన్వీనర్ మద్దూరు పెద్ద చెన్నరాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చిన విధానాలను ప్రజలకు వివరించారు. అనంతరం కరపత్రాలను పంపిణి చేశారు. బూత్ కో కన్వీనర్ మద్దూరి పెద్దచెన్ నుడు టిడిపి నాయకులు మహేశ్వర్‌రెడ్డి, ఏ నారాయణరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కె నరేష్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులు అవలంభించాలి

వెలుగోడు, జూలై16, ప్రభాతవార్త:

మండలంలోని రైతులు యజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వెలుగోడు వ్యవసాయాధికారిణి స్వాతి అన్నారు. బుధవారం మండలంలోని వేల్పనూరు, రేగడగూడూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అమె మాట్లాడుతూ మొక్కజొన్న పంగ సాగు చేసిన రైతులు కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవడం వలన నివారించుకోవచ్చన్నారు. అలాగే పైరు బెట్ట దశలోనే నానో యూరియ 500 ఎంల్ ఎకరానికి లేక మల్టి-కె అర కేజీ ఎకరానికి పిచికారి చేసుకోవడం వలన బెట్ట పరిస్థితి నుంచి పంటను కాపాడుకోవచ్చన్నారు. వెలుగోడులోని కౌలు రైతులు తమ గ్రామంలోని రెవెన్యూ అధికారులను సంప్రదించి కౌలు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఖరీఫ్ పంట సాగు చేసుకొనే రైతులు తప్పనిసరిగా భీమాను కామన్ సర్వీస్ సెంటర్ నందు నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

గోవిందప్ప స్వామి ఆలయంలో దొంగతనం

: కేజీ వెండి, కానుకల హుండీ అపహరణ

చిప్పగిరి, జులై, 16, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన చిప్పగిరి బస్టాండులో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ గోవిందప్ప స్వామి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున దొంగతనం జరగడం కలకలం రేపింది. గ్రామస్తులు, పూజారి శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, చిప్పగిరి ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలం దేవాలయం వద్దకు వెళ్లి పూజారిని విచారించారు. అనంతరం అనుమానితుల వేలిముద్రలను పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులతో ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు మాట్లాడుతూ దొంగతనం చేసిన వ్యక్తులను కచ్చితంగా పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చోరీ జరిగిన దేవాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మండల కేంద్రమైన చిప్పగిరిలో గోవిందప్ప స్వామి దేవాలయంలో బుధవారం తెల్లవారుజామున దొంగతనం జరగడంతో విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలన చేశారు. దైవ సన్నిధిలో దొంగతనం చేయడం మంచిది కాదన్నారు. ఇలాంటి వ్యక్తులు ప్రజాస్వామ్యంలో ఉన్నారంటే బాధాకరమన్నారు. దొంగతనం చేసిన వ్యక్తులను పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. అనంతరం గ్రామస్తులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిప్పగిరిలో గోవిందప్ప స్వామి దేవాలయం చాలా ప్రసిద్ధిగాంచినదన్నారు. ఇలాంటి దేవాలయంలో దొంగతనం చేయడం ఆశ్చర్యానికి దారితీస్తుందన్నారు. ఎమ్మెల్యే వెంటఎమ్మెల్యే సోదరులు శ్రీరాములు, నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

సంక్షేమ పథకాల సారథి చంద్రన్న..!

– వాల్మీకి రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ – అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

దేవనకొండ, జూలై16, ప్రభాతవార్త;

సంక్షేమ పథకాల సారథి సీఎం చంద్రబాబు (చంద్రన్న) అని, అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని వాల్మీకి రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పి.కోటకొండ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి, పథకాలు అందుతున్నాయా లేదానని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు హయాంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తమదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. టీడీపీ నాయకులు, బూత్ కన్వీనరుల , కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

దాతలే మనకు దేవుళ్లు వారికి అసౌకర్యం లేకుండా చూడండి

కర్నూలు విద్య, జూలై 16, ప్రభాతవార్తః

దాతలే మనకు దేవుళ్లు వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలులో జరిగిన వాసవి సత్ర సముదాయం సమావేశానికి గౌరవ అధ్యక్షులుగా పాల్గొని సత్ర సముదాయాలు ఎలా ఉండాలి సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకొని వసతి ఏర్పాటు చేయాలన్నారు. సంస్థ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెలలోనే తిరుపతిలో విజయవాడలోను సంస్థకు సంబంధించి అన్నసత్రాలు ప్రారంభమవుతాయని తెలిపారు. సంస్థ ప్రధాన కార్యదర్శి ఇల్లూరి లక్ష్మయ్యమాట్లాడుతూ భవిష్యత్తులో అరుణాచలం, అయోద్య మంత్రాలయం యాదగిరిగుట్టలో మా సంస్థలు ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్నామని తెలిపారు. పంగులూరు సీతమ్మ డెవలప్‌మెంట్ అసోసియేషన్ తరుపున తిరుపతిలో రూ,40 కోట్లు విలువచేసే స్థలం వాసవి సంస్థకు 30 ఏళ్ళకు ఎంఓయు రిజిష్టర్ డాక్యుమెంట్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం సంస్థ సభ్యులందరు కలిసి టీజీ వెంకటేష్‌ను ఘనంగా సన్మానించారు.

ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా సరి చేయాలి

– ఆర్వో అనురాధ

కౌతాళం, జూలై16, ప్రభాతవార్త;

ఓటర్ జాబితాను తప్పులు లేకుండా పగడ్బందీగా తయారు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి(ఆర్వో) అనురాధ, తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ ఓటర్ నమోదుకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఓటుహక్కు యొక్క ప్రాధాన్యతను వివరించాలన్నారు. అలాగే మరణించిన ఓటర్ల వివరాలను తగిన ఆధారాలతో ఓటర్ జాబితా నుంచి తొలగించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బీఎల్‌వోలు పాల్గొన్నారు.

సహకార పరపతి సంఘం చైర్మన్‌గా ఎర్రిస్వామి

– సహకార పరపతి సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

మద్దికెర, జూలై16, ప్రభాతవార్త;

మండలంలోని బురుజుల గ్రామ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా ఎర్రిస్వామి బుధవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే సహోదరుడు హరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసినందుకు తనను గుర్తించి ఈ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే కే.ఈ.శ్యమ్‌బాబుకు, హరిబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి స్వార్థం ఆశించకుండా ప్రజల కోసమే పని చేస్తానన్నారు. సహకార పరపతి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే సహోదరుడు హరిబాబు మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా పదవులు ఇచ్చే పార్టీ టీడీపీ పార్టీ ఒక్కటేనని చెప్పారు. టీడీపీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శులు ధనుంజయుడు, రూరల్ సీఐ పులిశేఖర్, డైరెక్టర్లు శ్రీనివాసులు, వీరేష్, సర్పంచ్ పద్మావతి, ప్రదీప్, వీరేష్, కొత్తూరు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రంగస్వామి, సీఈఓ మల్లికార్జున, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నాణ్యత లేని ఎరువులు విక్రయిస్తే కేసులు

ప్యాపిలి, జూలై16, ప్రభాతవార్త :

రైతులకు నాణ్యత లేని ఎరువులు, మందులను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని వ్యవసాధికారి రాజేష్ హెచ్చరించారు. పట్టణంలోని ఫర్టిలైజర్స్ షాపులలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందులు, ఎరువులు బిల్లులు రైతులకి నాణ్యతమైన ఎరువులు మందుల అందించాలని కోరారు. నకిలీ మందులు విత్తనాలు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేసి దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.నాణ్యత లేని మందులు ఎరువులు రైతులకు విక్రయిస్తే వారిపై కేసులు పెడతామని తెలిపారు. ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీలు చేస్తామని కొందరు దుకాణాలు మూసుకొని వెళుతున్నారని, అలాగే దుకాణాలు మూసేస్తే లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. రైతులు మందులు, ఎరువులు, జిఎస్టి బిల్లులు ఇవ్వకపోతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎరువులు, మందులను అధిక ధరల విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు.

సుపరిపాలనకు శ్రీకారం

: రాష్ట్ర ప్రభుత్వం టీడీపీ ఇంటింటి ప్రజా సంకల్పం

హోళగుంద, జూలై16, ప్రభాతవార్త :

సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠంశివప్రసాద్ టీడీపీ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠంజ్యోతి ఆదేశాల మేరకు హుళగుంద మండల పరిధిలోని సులువాయి ముగుమానుగుంది గ్రామంలో తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి అధ్యక్షతన నాయకులు కార్యకర్తలతో ప్రతీ ఇంటికీ వెళ్లి చంద్రబాబు నాయకత్వంలో నెలకొల్పిన సంక్షేమ పథకాలను,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి నాయకులు మాట్లాడుతూ పింఛన్లు,తల్లికి వందనం,దీపం పథకం,సీసీ రోడ్లు,యువతకు ఉపాధి, ప్రతి రంగంలో మార్పు ప్రజలకే కనిపిస్తోందనీ.ప్రజల ఆదరణ,ఆశీర్వాదాలే మాకు ప్రోత్సాహం,చిన్నచిన్న సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలు సూచించామని,ప్రజలకు చేరువగా ఉండే ప్రయత్నం కొనసాగుతుందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

వెలుగోడులో సుపరిపాలనలో తొలి అడుగు విస్తృత ప్రచారం

వెలుగోడు, జూలై16, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను సంబందించి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింట ప్రచారం విస్తృతంగా కొనసాగుతుంది. శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు తెదేపా పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్,మండ్ల శంకర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఖలీల్, బియ్యం మున్తుజా, సీబీన్ హుసేన్‌లు 102, 112 బూత్‌లో ముమ్మరంగా ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పలు సమస్యలను వివరించడం జరిగిందని దానిని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దృష్టి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామన్నారు. అయా కార్యక్రమాలలో ఇంతియాజ్, కరిముల్లా, బంకు శ్రీను,అసిఫ్, ఓబులేష్, రఫీ, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఆర్వోను పరామర్శించిన టీడీపీ నాయకులు

మంత్రాలయం, జూలై16, ప్రభాతవార్త;

మండలంలోని చెట్నహళ్లి గ్రామానికి చెందిన వీఆర్వో భీమన్నగౌడ్‌తో పాటు మరో ఇద్దరు మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ నాయకులు వరదరాజు టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గాయపడిన వీఆర్వోను పరామర్శించారు. ఆరోగ్య వివరాలపై ఆరా తీశారు. గాయాల ఉంచి త్వరగా కోలుకోవాలని, రైతులకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. వీరి వెంట ఎస్ఎంసీ చైర్మన్ నాథానియేలు, శివ, మేకల వెంకటేష్ పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలి..!

– రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ – మీడియేషన్ ఫర్ ది నేషన్ కార్యక్రమంపై ర్యాలీ

ఆదోనిలీగల్, జూలై16, ప్రభాతవార్త;

మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులు, బాధితులు ముందుకు రావాలని ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ అన్నారు. సుప్రీం కోర్టు, ఏపీ స్టేట్ అండ్ లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు మీడియేషన్ ఫర్ ది నేషన్ అనే కార్యక్రమాన్ని బుధవారం ఆదోని పట్టణంలో జిల్లా జడ్జి కం చైర్మన్ మండల లీగల్ సర్వీస్ పి.జె.సుధ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కోర్టు ఆవరణం నుంచి రోషన్ లాడ్జి, భీమా సర్కిల్ మీదుగా ర్యాలీ చేపట్టారు. జడ్జి మాట్లాడుతూ సంవత్సరాల తరబడి కక్షిదారులు, బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోరాదన్నారు. మధ్యవర్తులైన న్యాయవాదులు, పెద్దల సమక్షంలో కేసులను పరిష్కరించు కోవాలన్నారు. రాజీనే రాజమార్గమని, ప్రతిఒక్కరూ రాజీ మార్గానే ఎంచుకోవాలన్నారు. తగ్గితే ఓడినట్లు కాదని, రాజీ అయితే ఇద్దరూ గెలిచినట్లేనని తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ, జూనియర్ జడ్జి శ్రీవల్లి, డీయస్పీ హేమలత, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాయమం పౌష్టికాహారంతో వ్యాదులు దూరం

: కొట్టాలచెరువు చెంచు గూడెంలో గిరిజనులకు టిబిపై అవగాహన : ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోండి : టిబి సూపర్‌వైజర్ చెరుకు రవికుమార్

ఆత్మకూరు, జూలై16, ప్రభాతవార్త:

నల్లమల చెంచు గూడెలలో నివాసం ఉంటున్న గిరిజనులు వ్యాయమం పౌష్టికాహారం తీసుకోని ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు కాపాడుకోవడంలో ముందుండాలని టిబి సూపర్ వైజర్ చెరుకు రవికుమార్ పేర్కొన్నారు. బుదవారం మండల పరిధిలోని కొట్టాలచెరువు చెంచు గూడెంలో గిరిజన ఆశ్రమ పాఠశాల, ప్రాధామిక ఆరోగ్య కేంద్రంలో టిబిపై విద్యార్థులకు, గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాది లక్షణాలను 15రోజులకు మించి దగ్గు, జ్వరం, ఆకలి కాకపోవడం చాతిలో నొప్పి బరువు తగ్గడం అలసట శరీరంలో ఏదైన బాగంలో వాపు కనిపించిన్నపుడు క్షయ వ్యాదిగా అనుమానించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాది విద్యార్థులో పౌష్టికాహార లోపంతో వస్తుందన్నారు. ఆరోగ్యంపై నిర్లక్యం చేస్తే రోగాల భారీన పడక తప్పదన్నారు. ఆరోగ్యంగా ఉంటూ ఏక గ్రత పెరగాలంటే వ్యాయమం, యోగ, దాన్యం వంటివి అవసరమన్నారు. పౌష్టికాహారంలో తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు ఆకుకూరలు, కాయకూరలు, దుంపలు, పాలు, గ్రుడ్లు, మాంసం వంటి ఆహారం తీసుకోవడంలో క్షయ వ్యాది భారీన పడకుండా ఉంటారని తెలియజేశారు. వాతవరణ మార్పులచేత ఆరోగ్య జాగ్రత్తలపై ప్రజలు, విద్యార్థులు అప్రమతంగా ఉండాలని వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబమ్మ, హెల్త్ అసిస్టేంట్ సామక్క, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు

హోళగుంద, జూలై16, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన హోళగుంద లోని వ్యవసాయ శాఖ మరియు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఆనంద్ తెలిపారు ఈ సందర్భంగా బుధవారం సుధర్షరాజు, ఏ డి ఏ, కమిషనర్ వ్యవసాయ డైరెక్టర్, మరియు వెంకట ప్రసాద్, పోలీస్ ఇన్‌స్పెక్టర్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, చెంగలరాయుడు, ఏ డి ఏ ఆలూరు, ఎంఏఓ అధికారులతో కలిసి తనిఖీ సమయంలో, భౌతిక స్టాక్ మరియు ఈపిఓఎస్ స్టాక్ మధ్య వ్యత్యాసాల కారణంగా ఎరువుల నిల్వలను స్వాధీనం స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు న్యూ ఎరలింగేశ్వర ఫెర్టిలైజర్స్ (15.5 మెట్రిక్ టన్స్) వద్ద 1.రూ.5,00,000/ విలువైన ఎరువులు శ్రీ ప్రసన్న ఆంజనేయ సీడ్స్ (10.5 మెట్రిక్ టన్స్) వద్ద 2.రూ.2,83,500/ విలువైన ఎరువులు నిలువున్న స్టాక్ మొత్తం విలువ: ర

సువర్ణ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి..!

: ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్ : ఆర్‌టిసి బస్టాండ్, నంద్యాల టర్నింగ్, గౌడ్‌సెంటర్ మీదుగా ర్యాలీ : లోక్ అదాలత్‌లో కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే వేదిక

ఆత్మకూరు, జూలై16, ప్రభాతవార్త: కక్షిదారులు, రాజీ పడదగిన కేసులు, సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు బ్యాంకులకు సంబందించిన కేసులు మోటర్ వాహన ప్రమాదాలకు సంబందించిన కేసులతో పాటు ఇతర చిన్న క్రిమినల్ కేసులు పరిష్కారం కోసమే లోక్ అదాలత్ అనే వేదికను నిర్వహించడం జరుగుతుందని ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్ అన్నారు. బుదవారం పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ నుంచి గౌడ్ సెంటర్, నంద్యాల టర్నింగ్ మీదుగా లాయర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు మెరిబా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి రాహుల్ అంబేద్కర్ మాట్లాడుతూ లోక అదాలత్ అనే వేదికలో కేసులను సమరస్యంగా పరిష్కరించుకోవడానికి ఇది ఒక సువర్ణ అవకాశం ఉంటుందని తెలిపారు. కోర్టుకు వెళ్లే ముందు కేసులను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. చిన్న చిన్న సమస్యలతోనే కేసుల వరకు వెళ్లి పెండింగ్‌లో ఉన్న కేసులను సమరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ అన్నారు. సమయం, డబ్బు ఆదా చేసుకునే విదంగా ఉంటుందని తెలిపారు. కేసులను పరిష్కరించుకోవడానికి కోర్టుకు వెళ్లాల్సిన అవసరం ఉండదు ఇది మీ సమయం, డబ్బును ఆదా చేస్తుందన్నారు. లోక అదాలత్ కేసు పరిష్కారం అయితే కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని, ఒక చట్టబద్దమైన వ్యవస్థ దీని ద్వారా కేసులను సమరస్యంగా పరిష్కరించుకోవడానికి చట్టపరమైన హోదా ఇవ్వబడుతుందన్నారు. ఇలాంటి సువర్ణ ఆవకాశాలను కక్షిదారులు, ప్రజలు చట్టాలపై అవగాహన కల్పించుకోని సమరస్యంగా పరిష్కార మార్గం చూసుకోవాలన్నారు. ప్రముఖ న్యాయవాదులు లీగల్ ఆథారిటి సర్వీసు మాణిక్యరావు, బాబు రాజేంద్రప్రసాద్, నాగేష్‌యాదవ్, అడిగె శ్రీధర్, ప్రాతకోట బాస్కర్, రామకృష్ణ, మెరిబా స్వచ్ఛంద సేవా నిర్వహకులు మేనేజర్ జూలిఫకర్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతలను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

తుగ్గలి,జూలై 16,ప్రభాతవార్త:

మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి హాజరయిన టిడిపి నేతలైన టిడిపి కార్య నిర్వహాణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, వైవి ప్రభాకర్‌రెడ్డి, తిరుపాల్‌నాయుడు లను తన గృహంలో టిడిపి మద్దతుదారుడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బొందిమడుగుల టి.ఎం.రమేష్ మాదిగ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి వారి తేనేటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్తానిక ఎమ్మార్పీఎస్ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగటూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

నందికొట్కూరు,జూలై 16,ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగటూరు, కొణిదేల గ్రామాలలో మండల వ్యవసాయశాఖ ఏవో పి.షేక్షావలి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడుతు మొక్కజొన్న పంటలో కాండంతో పురుగు నివారణకు సష్య రక్షణ పద్ధతులు వివరించారు. పిల్ల పురుగులు అకులపై పత్ర హరితాన్ని గోకి తింటుందని అనంతరం కాండం లోపలికి చేరుతుందని, ఆకులపై వరుస క్రమంలో పొడవాటి చిల్లులు కనిపిస్తాయని,ఆటి నివారణ క్లోరెంట్రీనిప్రోల్18.5శాతం ఎస్‌పి.60 మీలీ/ఎకరానికి పిచికారి చేయాలని, ఎక్కువ ఉన్నప్పుడు కార్పోఫిరాన్ 3జి మూడు కిలోలు ఎకరానికి పైరు మొలకెత్తిన 25 నుంచి 30 రోజులకు ఆకుల సుడులలో వేయాలని ఏవో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

తుగ్గలి,జూలై 16,ప్రభాతవార్త:

ప్రజలకు అన్ని వేళలా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని టిడిపి కార్యనిర్వహాణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్రం, మారెళ్ళ సొసైటి డైరెక్టర్ వైవి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో సుపరిపాలనలలో తొలి అడుగు కార్యక్రమాన్ని స్తానిక టిడిపి నాయకులు సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్‌యాదవ్, సొసైటి డైరెక్టర్ మోహాన్, జిన్నామాబులతో కలిసి నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళిళ కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాఆ చంద్రబాబునాయుడు ఒక్కోక్కటిగా నెరవేరుస్తు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారని వారు తెలిపారు. ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడుచౌదరి, పార్టీ మద్దతుదారుడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రశిడెంట్, వడ్డే రంగస్వామి, రంగస్వామి, ఆచారి, డైరెక్టర్లు మోహాన్, శ్రీనువాసులు, దేవేంద్ర, పులికొండ, రంగారెడ్డి, తెలుగు గోవిందు, తెలుగు మహేష్, వెంకట్‌రాముడు, దేవరింటి వెంకట్రాముడు, ఉధాకర్, మద్దిలేటి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పి-4తో పేదరిక నిర్మూలన

చాగలమర్రి, జూలై 16, ప్రభాతవార్తః

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పి-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా పేర్కొన్నారు. బుధవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయ అవరణలో సర్పంచ్ తులశమ్మ అధ్యక్షతన పి-4 గ్రామ సభ నిర్వహించారు. ఈసందర బ్రంగా ఎంపీడిఓ రాజేం ద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో అణగారిన పేదలను బంగారు కుటుంబాలను ఎంపిక చేశామన్నారు. ఈబంగారు కుటుంబాలను మార్గదర్శకులుగా కొందరిని ఎంపిక చేసుకోడం జరిగిందని వీరి ద్వారా బంగారు కుటుంబ సభ్యులకు జీవనోపాధి, ఆర్థిక చేయూత అందించి ఆ కుటుంబాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని 461 కుటుంబాలను పి-4 సర్వేద్వారా గుర్తించామన్నారు. బంగారు కుటుంబాలకు అర్హులయ్యేందుకు గుర్తించామన్నారు. వారికి మార్గదర్శకుల ద్వారా ఆర్థికాభివృద్ధి చెందేలా కృషిచేస్తామన్నారు. అనంతరం నమస్తే కార్య క్రమం కింద పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సనా మ్మంచి ఆర్థికంగా నిలబడేందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వీరికి వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తహశీల్దార్ విజయ్‌కుమార్ డిప్యూటి ఎంపీడిఓ తాహిర్ ఉశేన్, మేజర్ గ్రామ పంచాయితీ ఈవో తారకేశ్వరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రసాయనిక ఎరువులను రైతులకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

రుద్రవరం, జూలై 16, ప్రభాతవార్తః

మండల పరిధిలోని పలు గ్రామాల్లోని రైతులకు రసాయనిక ఎరువులను రైతులకు కృత్రిక కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ అధికారులు తెలిపారు. బుధవారం రుద్రవరం మండలలో వ్యవసాయశాఖ కమిషనర్ డైరెక్టర్ అదేశాల మేరకు రాష్ట్రస్థాయి తనిఖీ బృందం మండల కేంద్రంని పలు పురుగుమందులు, ఎరువుల దుకాణాలు అకస్మిక తనిఖీ చేశారు. ఈతనిఖీలో రాష్ట్రస్థాయి తనిఖీ బృందం సహాయ వ్యవసాయ సంచాలకులు, కమలాపురం నరసింహారెడ్డి మరియు విజిలెన్స్ ఎస్ఐ అనంతపురం జి గోపాలుడు, ఆళ్లగడ్డ వ్యవసాయ సంచాలకులు జి విజయశేఖర్, రుద్రవరం మండల వ్యవసాయ అధికారి బి సుమతిలు కలిసి పలు ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాల్లో, గోడౌన్‌లలో తనిఖీలు చేసి ఎరువుల నిల్వలను స్టాక్ రిజిష్టర్‌లను వివిధ రకాల అనుమతుల పత్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా రసాయనిక ఎరువులను రైతులకు కృత్రిమ కొరత సృష్టించినట్లయితే అటువంటి షాపుల యజమానులపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. స్టాక్‌బోర్డు బిల్లు బుక్స్ స్టాక్ రిజిష్టర్ సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు. యూరియా కొరత ఉందని రైతులపై అదనపు భారం మోపి యూరియాను విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే అటువంటి షాపుల యజమానులపై కఠినచర్యలు తీసుకోని వారి లైసెన్సును రద్దుచేస్తామని తెలిపారు. నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు రైతులకు అందుబాటులో ఉంచాలని డీలర్లను అదేశించించడం జరిగిందన్నారు. తప్ పని సరిగా బిల్లులు రైతులకు ఇవ్వాలని డీలర్లను అదేశించారు.వ్యవసాయ విస్తణాధికారులు రాజు, ఫహిమా తబస్సులు పాల్గొన్నారు.

సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం

కోడుమూరు,జులై 16, ప్రభాతవార్త ః

వచ్చే నెల 9వ తేది నుంచి మూడు రోజుల పాటు కర్నూలులో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దామని కోడుమూరు మండల సిపిఐ కార్యదర్శి రాజు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభకు రాష్ట్ర సిపిఐ పార్టీ నేతలు హజరవుతున్నారన్నారు. సభలల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే దశల వారిగా నిర్వహించే పోరాటాలపై నేతలంతా చర్చిస్తారన్నారు. ఈ మహాసభలకు సిపిఐ అనుబంధ సంస్థల ప్రతినిధులు, కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. స్థానిక సిపిఐ నాయకులు శేషుకుమార్, దూళ్ల భాస్కర్, రాముడు, సులోచనమ్మ, హమాలి సుంకన్న, వెంకటేశ్వర్లు, మధు పాల్గొన్నారు.

వసతిగృహాలకు కావల్సిన ఫర్నీచరును అందచేస్తా : అబిరుచిమదు

: మంచి బోజనము కల్పిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

నంద్యాల, జూలై 16,ప్రభాతవార్తప్రతినిధి:

కస్తూరిబాబా పాఠశాల్లో విద్యార్థులకు వసతి గృహాలకు అవసరమైన ఫర్నీచరును తాను సమకూర్చుతానిన వారికి మంచి బోజనము కల్పిస్తే ఉన్న స్థాయికి ఎదగుకుతారని జిల్లా బిజేపి పార్టి అధ్యక్షులు అబిరుచి మధుచెప్పారు. దేశవ్యాప్తంగా బిజేపి పార్టి అదేశాల మేరకు అన్ని వసతిగృహాలను సందర్శించి సమస్యను తెలుసుకోవాలని కేంద్రము నుండి ససూచనలు అందడము బుదవారము నంద్యాలో ఉన్న కస్తూరిబా పాఠశాలను అబిరుచి మదు సందర్శించారు. అక్కడున్న విద్యార్థినీలతో మమేకమైయ్యారు. వారితో పాటు కింద కూర్చుని అలాగే వారు విద్యనేర్చుకునే గదులకు వెళ్లి వారికి సంబందించిన పాఠ్యపుస్తకాలు తనికీ చేస్తునే వారిజ్ఞానము పరీక్షించారు. వారు ఇక్కడ ఎంత వరకు విద్య నేర్చుకుంటున్నారని పరిక్షించారు.బోజనము చేస్తుండగా వారి వద్ద కూర్చుని వారికి అక్కడ జరుగుతున్న వసతులను గురించి అరాతీశారు. ఇక్కడ రుచికరమైన బోజనాలు ఏర్పాటు చేస్తున్నారని మాకు ఎలాంటి ఇబ్బందులు లేవని విద్యార్థినీలు చెప్పారు. చిన్నాలరుకు సంబందించిన వసతిగృహాల్లో అహార సమస్యలు ఎరో చెప్పితే వినడము కంటే స్వయంగా చూడాలని రావడము జరిగిందని చెప్పారు. సమాజము ఎంతో మంది పేద విద్యార్థులు తల్లిదండ్రులు పిల్లలను చదివించుకోలేక ఎన్నో బాదలు పడుతున్నారని చెప్పారు. అక్కడ విద్యను బోదిస్తున్న ఉపాద్యాయులకు కూర్చోవడానికి సరి అయిన కుర్చిలు లేవని ప్లేగ్రౌండు లేదని గుర్తించామని చెప్పారు. అందుకే తాను సొంత నిదులు వెచ్చించి ఫర్నీచరు ఏర్పాటు చేస్తానిమామీ ఇచ్చారు.

ఘనంగా ప్రపంచయువత నైపుణ్య దినోత్సవ వేడుకలు

రుద్రవరం, జూలై 16, ప్రభాతవార్తః

మండల కేంద్రం సమీపంలోని రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ప్రపంచ యువత నైపుణ్య దినోత్ సవ వేడుకలను అగ్రికల్చరల్, ఐటి ట్రైనర్స్ జ్యోతిప్రియ హరి ఆధ్వర్యంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ బషీర్ అహమ్మద్ రజినిదేవి సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇంచార్జీ ప్రిన్సిపాల మాట్లాడుతూ మన యువత మనదేశానికి ఒకదిక్కూచి అని ఆయన తెలుపుతూ ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల నైపుణ్య కళలను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఐటి మరియు అగ్రికల్చరల్ వృత్తి నైపుణ్య కోర్సుల వల్ల విద్యార్థులకు కలిగే ఉపయోగాల గురించి వివరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వృత్తి అధ్యాపకులు, వివిధ రకాల యాక్టివిటిస్ చేసి చూపించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించండి

కర్నూలు విద్య, జూలై 16, ప్రభాతవార్తః

బ్రహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని కర్నూలు పర్యటకు వచ్చిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్‌ను బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు కోరారు. టిడి జనార్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన బ్రహ్మణ సమస్యలను వివరించారు. బ్రహ్మణ కార్పొరేషన్‌ను దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకురావాలని, బ్రహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి అన్ని పథకాలు అమలు చేయాలని, రాష్ట్ర నామినెటెడ్ పదవుల్లో రాయలసీమ బ్రహ్మణులకు ప్రాధాన్యత కల్పించాలని టిడి జనార్ధన్‌ను కోరినట్లు ఆయన యన్ వెంకటరామరాజు తెలిపారు.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

SHORT TERM NOTICE INVITING E-TENDER

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Groundnut Certified Seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from website https://indiaseeds.enivida.com from 17.07.2025, 16.00 hrs. The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected.
Last Date for submission of online tender is 25.07.2025 till 14.00 hrs and the date of opening technical bid is 25.07.2025 at 14.30 hrs.
If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

Regional Manager
National Seeds Corporation
Secunderabad

No. 1(23)/Mktg /NSC-HYD/2025-26/
Date: 16.07.2025

కెనరా బ్యాంక్ Canara Bank — కర్నూలు చెన్నమ్మ సర్కిల్ బ్రాంచ్ (13397), కర్నూలు జిల్లా, ఫోన్: 08518-230597

వ్యవసాయేతర బంగారు రుణాలకు తుది రిమైండర్ కమ్ వేలం నోటీసు

శ్రీ. చల్లా విశ్వేశ్వర్ రెడ్డి, తండ్రి : చల్లా రామకృష్ణా రెడ్డి, R/o. #202, జ్యోతి అబోడ్, కపాడియ లైన్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ.

డియర్ సర్/మేడమ్,

విషయం : గోల్డ్ లోన్ అకౌంట్ నెం.33979940002348 కు రూ.7,20,000/- & ఇతర వ్యక్తిగత లోన్ అకౌంట్ నెం.33979790000074 కు రూ.7,50,000/-

పైన పేర్కొన్న గోల్డ్ లోన్ క్లియర్ చేయబడింది, కాని మీరు చెల్లించవలసిన ఇతర బకాయిలు బ్యాంకు వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి సంబంధించి మేము ఇప్పటికే 19-06-2025 తేదీన లీగల్ నోటీసును మరియు 02-07-2025 తేదీన రిమైండర్ నోటీసును (10-07-2025న వార్త మరియు ది హిన్దూ ఇండియాలో ప్రచురించబడింది) మీ ఇతర అప్పుల క్లియరెన్స్ కోసం జారీ చేసాము. మీ నుండి మాకు ఎటువంటి స్పందన అందలేదు. అందువల్ల, తుది రిమైండర్ మరియు వేలం నోటీసు జారీ చేయడం ద్వారా బంగారు ఆభరణాలను విక్రయించాలని బ్యాంక్ నిర్ణయం తీసుకుంది.

ప్రస్తుతం మీ బకాయి రూ.11,47,295/- (అక్షరాల పదకొండు లక్షల నలభై ఏడు వేల రెండు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) తేది.18-06-2025 నాటికి చెల్లించాల్సి ఉన్నది మరియు బకాయిలు క్లియరెన్స్ వరకు వర్తించే వడ్డీ/ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలెను. పదే పదే అభ్యర్థించినప్పటికీ మీరు చెప్పిన బకాయిలు మరియు వాటి వడ్డీని చెల్లించడంలో విఫలమైనారు మరియు నిర్లక్ష్యం చేశారు.

చివరగా, తేది. 18-06-2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.11,47,295/- (అక్షరాల పదకొండు లక్షల నలభై ఏడు వేల రెండు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ/ఇతర ఛార్జీలను నోటీసు అందిన/ప్రత్యేక ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపు బ్యాంకుకు చెల్లించాలని మేము మిమ్మల్ని కోరడమైనది. లేని పక్షంలో మీరు బ్యాంకుకు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను తగిన విధానాన్ని అనుసరించి విక్రయించవలసి ఉంటుంది మరియు క్రింద పేర్కొన్న తేదీ మరియు ప్రదేశంలో వేలం నిర్వహించడం ద్వారా అమ్మకపు ఆదాయాన్ని మీ రుణ ఖాతాకు జమ చేయబడుతుంది.

వేలం తేది	వేలం జరుగు ప్రదేశం	స్థూల బరువు
01-08-2025	కర్నూలు చెన్నమ్మ సర్కిల్ బ్రాంచ్	468.70 గ్రాములు

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును బ్రాంచ్‌లో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (2) పై నగలను వేలం తేదీ నాటికి ఉన్నటువంటి బంగారం ధరను బట్టి రిజర్వు ధర నిర్ణయించబడును. వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత బ్యాంకు వద్దనే సరిచూసుకొనవలెను, బయటకు వెళ్లిన తరువాత ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (3) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (4) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (5) బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. (6) జిఎస్‌టి మరియు ఇతర ట్యాక్స్‌లు పాటదారుడే భరించవలెను. (7) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకుకి సర్వహక్కులు కలిగియున్నవి. (8) ఇతర వివరములకు మా బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించవలెను.

తదుపరి బంగారు వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఇతర ప్రత్యక్ష/పరోక్ష బకాయిలను సెట్ ఆఫ్ చేసే హక్కు బ్యాంకుకు కలదు. వేలం కొరకు ఆభరణాల గుర్తింపు బ్యాంకు యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది. ఏదైనా అవసరమైతే, మరింత సమాచారం కోసం దయచేసి క్రింద సంతకందారుని వారిని సంప్రదించవచ్చును.

తేది: 17.07.2025, ప్రదేశం: కర్నూలు — సం/- బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — కర్నూలు చెన్నమ్మ సర్కిల్ బ్రాంచ్ (13397), కర్నూలు జిల్లా, ఫోన్: 08518-230597

వ్యవసాయేతర బంగారు రుణాలకు తుది రిమైండర్ కమ్ వేలం నోటీసు

శ్రీమతి చల్లా శ్రీదేవి, భర్త : చల్లా రామకృష్ణా రెడ్డి, R/o. హెచ్ నెం.2-41, రాజా వీధి, ఓక్ గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా.

డియర్ సర్/మేడమ్,

విషయం : గోల్డ్ లోన్ అకౌంట్ నెం.33979940002044 కు రూ.8,36,000/- & ఇతర వ్యక్తిగత లోన్ అకౌంట్ నెం.33971400000212 కు రూ.1,00,00,000/- & అకౌంట్ నెం.33977910000649 కు రూ.36,10,000/-

పైన పేర్కొన్న గోల్డ్ లోన్ క్లియర్ చేయబడింది, కాని మీరు చెల్లించవలసిన ఇతర బకాయిలు బ్యాంకు వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి సంబంధించి మేము ఇప్పటికే 19-06-2025 తేదీన లీగల్ నోటీసును మరియు 02-07-2025 తేదీన రిమైండర్ నోటీసును (10-07-2025న వార్త మరియు ది హిన్దూ ఇండియాలో ప్రచురించబడింది) మీ ఇతర అప్పుల క్లియరెన్స్ కోసం జారీ చేసాము. మీ నుండి మాకు ఎటువంటి స్పందన అందలేదు. అందువల్ల, తుది రిమైండర్ మరియు వేలం నోటీసు జారీ చేయడం ద్వారా బంగారు ఆభరణాలను విక్రయించాలని బ్యాంక్ నిర్ణయం తీసుకుంది.

ప్రస్తుతం మీ బకాయి రూ.2,80,20,508/- (అక్షరాల రెండు కోట్ల ఎనభై లక్షల ఇరవై వేల ఐదు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) తేది.18-06-2025 నాటికి చెల్లించాల్సి ఉన్నది మరియు బకాయిలు క్లియరెన్స్ వరకు వర్తించే వడ్డీ/ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలెను. పదే పదే అభ్యర్థించినప్పటికీ మీరు చెప్పిన బకాయిలు మరియు వాటి వడ్డీని చెల్లించడంలో విఫలమైనారు మరియు నిర్లక్ష్యం చేశారు.

చివరగా, తేది.18-06-2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.2,80,20,508/- (అక్షరాల రెండు కోట్ల ఎనభై లక్షల ఇరవై వేల ఐదు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ/ఇతర ఛార్జీలను నోటీసు అందిన/ప్రత్యేక ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపు బ్యాంకుకు చెల్లించాలని మేము మిమ్మల్ని కోరడమైనది. లేని పక్షంలో మీరు బ్యాంకుకు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను తగిన విధానాన్ని అనుసరించి విక్రయించవలసి ఉంటుంది మరియు క్రింద పేర్కొన్న తేదీ మరియు ప్రదేశంలో వేలం నిర్వహించడం ద్వారా అమ్మకపు ఆదాయాన్ని మీ రుణ ఖాతాకు జమ చేయబడుతుంది.

వేలం తేది	వేలం జరుగు ప్రదేశం	స్థూల బరువు
01-08-2025	కర్నూలు చెన్నమ్మ సర్కిల్ బ్రాంచ్	556.10 గ్రాములు

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును బ్రాంచ్‌లో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (2) పై నగలను వేలం తేదీ నాటికి ఉన్నటువంటి బంగారం ధరను బట్టి రిజర్వు ధర నిర్ణయించబడును. వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత బ్యాంకు వద్దనే సరిచూసుకొనవలెను, బయటకు వెళ్లిన తరువాత ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (3) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (4) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (5) బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. (6) జిఎస్‌టి మరియు ఇతర ట్యాక్స్‌లు పాటదారుడే భరించవలెను. (7) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకుకి సర్వహక్కులు కలిగియున్నవి. (8) ఇతర వివరములకు మా బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించవలెను.

తదుపరి బంగారు వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఇతర ప్రత్యక్ష/పరోక్ష బకాయిలను సెట్ ఆఫ్ చేసే హక్కు బ్యాంకుకు కలదు. వేలం కొరకు ఆభరణాల గుర్తింపు బ్యాంకు యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది. ఏదైనా అవసరమైతే, మరింత సమాచారం కోసం దయచేసి క్రింద సంతకందారుని వారిని సంప్రదించవచ్చును.

తేది: 17.07.2025, ప్రదేశం: కర్నూలు — సం/- బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — కర్నూలు చెన్నమ్మ సర్కిల్ బ్రాంచ్ (13397), కర్నూలు జిల్లా, ఫోన్: 08518-230597

వ్యవసాయేతర బంగారు రుణాలకు తుది రిమైండర్ కమ్ వేలం నోటీసు

శ్రీమతి చల్లా మహిత, తండ్రి : చల్లా రాజశేఖర్ రెడ్డి, R/o. హెచ్ నెం.2-41, రాజా వీధి, ఓక్ గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా.

డియర్ సర్/మేడమ్,

విషయం : గోల్డ్ లోన్ అకౌంట్ నెం.33979940002033 కు రూ.8,14,000/- & ఇతర వ్యక్తిగత లోన్ అకౌంట్ నెం.33971400000188 కు రూ.1,00,00,000/- & అకౌంట్ నెం.33977910000620 కు రూ.40,00,000/-

పైన పేర్కొన్న గోల్డ్ లోన్ క్లియర్ చేయబడింది, కాని మీరు చెల్లించవలసిన ఇతర బకాయిలు బ్యాంకు వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి సంబంధించి మేము ఇప్పటికే 19-06-2025 తేదీన లీగల్ నోటీ

మొక్కుబడిగా పాలం పిలుస్తోంది

- అధికార పార్టీ నాయకులతో ఆ కార్యక్రమం
- పాలం రైతులకు తెలియని.. పాలం పిలుస్తోంది
- జిల్లా అధికారులు చుస్తున్న చర్యలు ఏవి..

నందవరం, జూలై 16, ప్రభాతవార్తః

ప్రతి రైతు మూడ పూటలు దొక్కా నింపుకోవాలంటే ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి రైతులే పంట పండించాలి.రైతు పండించిన పంటలతో మొదలుకొని అమ్మేవరకు రైతులు అందరిలో చిన్నచూపే. అనాటి ప్రధాన మంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి దేశానికి వెన్నముకగా ఏకైక శాఖ రైతు శాఖ అన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు వ్యవసాయ రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక గుర్తింపు వ్యవసాయ రైతును దృష్టిలోపెట్టుకొని అందులో రైతుల కొరకు వ్యవసాయశాఖను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఈశాఖలో విత్తనం నుంచి పంట కోత వరకు వ్యవసాయ అధికారులు రైతుల పొలాల్లో కి వెళ్లి రైతు సమస్యలను పంటకు ఏఏ మందులు పచికారి చేయాలి అన్న సూచనలు అందించాలన్నది వ్యవ సాయశాఖ యొక్క ప్రధాన కర్తవ్యం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాస్త రైతులపై దృష్టిసారించింది. అందుకు ప్రతి ఒక్కగ్రామానికి వ్యవసాయ అధికారులు వెళ్లి పొలం పిలుసో ్తంది కార్యక్రమం చేపట్టి రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం వారి వారి పొలాల్లో ఏర్పాటు చేయాలని అదేశాలిచ్చింది. అందుకు విరుద్దంగా నందవరం మండల వ్యవసాయ అధికారులు మాత్రం మొక్కుబడిగా పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఒక పొలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఆ పొలం చుట్టు ఉన్న రైతులకు అవగాహన కల్పించాల్సిన అధికారులు అధికార పార్టీ నాయకులతో పొలం పిలుసో ్తంది కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోకి వెళ్లి రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమంపై రైతులకు తెలిపి వారి పొలాల్లోకి వెళ్లి పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహించాల్సిన అధికారులు ప్రభుత్వ కార్యాలయాలకు కూతవేటు దూరంలోనే నాయకులతో పొలం పిలుసో ్తంది కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆ గ్రామంలో రైతులు ఆ ఫోటోల్లో చిత్రాలను చూసి నోరెళ్లపెట్టారు. రైతుల సొమ్ము దోచేస్తున్న నాయకులకు రైతులను మోసంచేస్తున్న అధికారులను చూసి గ్రామాల్లో రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యవసాయ అధికారులు రైతులకు

జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి క్రిందిస్థాయి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వ్యవసాయ అధికారి సరితా వివరణః

రైతులు లేని అధికార పార్టీ నాయకులతో చేపట్టిన పొలం పిలుసో ్తంది కార్యక్రమంపై వార్త ప్రతినిధి చరవాణి ద్వారా వ్యవసాయ అధికారి సరితను వివరణ కోరగా ఎమ్మిగనూరు ఏడి అఫీసు నందు ఉన్న ఇక్కడి రండి అన్నారు. అక్కడ మీకు వివరణ నేను రికార్డు పూర్వకంగా ఇవ్వను. మీరు ఇష్టం వచ్చినట్టు రాసుకోండి నేను సమాధానం చెబుతా అని నిర్లక్ష్యంతో అందించారు. పై సమస్యపై ఏడి వివరణ కోరగా నందవరంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంపై వ్యవసాయ అధికారి ఏడి మహమ్మద్ ఖాద్రికి వార్తప్రతినిధి చరవాణి ద్వారా వివరణ కోరగా ఆయన సమాధానం రేపు మాయొక్క కార్యాలయానికి రండి మాట్లాడదాం అని సమాధానం ఇచ్చారు.

శ్రీ పాండురంగ ట్రేడర్స్‌లో రూ.8 లక్షల.. ఎరువులు సీజ్

- ఆకస్మిక దాడులు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు
- విజిలెన్స్ సీఐ నారాయణప్ప ఆధ్వర్యంలో తనిఖీలు
- చర్యలు తప్పవన్న అధికారులు

మంత్రాలయం, జూలై16, ప్రభాతవార్త;

మంత్రాలయం మండలంలో బుధవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సిట్ (సర్ ప్రైజ్ ఇన్‌స్పెక్షన్ టీం) నేతృత్వంలో కొనసాగాయి. విజిలెన్స్ సీఐ నారాయణప్ప, ఒంగోలు ఏడీఏ రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మాధవరం గ్రామంలో ఉన్న శ్రీ పాండురగ ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో ఎక్కువ మొత్తంలో అనుమతి లేని ఎరువులను సీజ్ చేశరు. సుమారు రూ.8.92 లక్షలు విలువ గల ఎరువులను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఎరువుల రికార్డులకు, ఎరువుల స్టాకుకు పొంతన లేకపోవడంతో సుమారు 33 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్

చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. కావునా ఎవరైనా అనుమతి లేని ఎరువలును విక్రయించినా, రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట ఏడీఏ మహమ్మద్‌ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ తదితరులు ఉన్నారు.

ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసిన ఆర్.యూ వీ.సీ

కర్నూలు, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి :

రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ వెంకట బసవ రావు ఎంపీ బస్తిపాటి నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిశారు...నగరంలోని ఎంపీ కార్యాలయంలో అయనను కలిసిన వీ.సీ పుష్పగుచ్చం అందజేశారు...ఈ సందర్భంగా రాయలసీమ యూనివర్సిటీ కి సంబంధించిన పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ నాగరాజు హామీ ఇచ్చారు...

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి..

కర్నూలు, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి :

ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సూచించారు... నగరంలోని తన కార్యాలయం ఆవరణంలో భాగ్యానంద్ బోటానికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు చూపుతున్న పర్యావరణ ధృక్పథానికి అనుగుణంగా భాగ్యానంద్ సొసైటీ వారు జిల్లాలో 30 వేల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. మొక్కల పెంపకంతో కాలుష్యాన్ని నియంత్రించవచని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు...ఈ కార్యక్రమంలో భాగ్యానంద్ బోటానికల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్. ప్రవీణ్ , రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ మరియు టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు...

నీటితేమతో పోరాడేందుకు సిహెచ్ డి టర్బోజల్ సాంకేతికతకే సాధ్యం

కర్నూలు, జూలై 16 ప్రభాతవార్తః

దేశంలో తొలిసారిగా తేమతో పోరాడే సిమెంట్ సిహెచ్డి వాటర్ గార్డును జె.ఎస్.డబ్ల్యూ సిమెంట్ ఆవిష్కరించిందని ఆ సంస్థ చీఫ్ మార్కెటింగ్ అధికారి నీలేష్ సర్వేకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాది గృహాల్లో ఎక్కువగా కనిపించే అధిక తేమకు సంబంధించి సవాళ్లను ఎదుర్కొన గలిగేలా ఈ విప్లవాత్మకమైన సూపర్ ప్రీమియం, వాటర్ రెపె లెంట్ సిమెంటు రూపొందించినట్లు చెప్పారు. దక్షిణాది తీరా ప్రాంతపు తేమ, ఉష్ణ మండల రుతుపవనాలు, గాలిలో ఉప్పు శాతం ఉండటం అంటే వాతా వరణం వల్ల కాంక్రీట్ దెబ్బతినడం, రీ బార్లు తుప్పు పట్టడం, తేమ జొరబడ్డట వంటి సవాళ్లు ఎదురవు తుంటాయి. సిహెచ్ డి వాటర్ గార్డ్ ఈ సవాళ్లను దీటుగా ఎదుర్కొంటుందని చెప్పారు. తద్వారా ప్రాంతీయంగా ఇండివిడ్యువల్ హోమ్ బిల్డర్లకు (ఐ హెచ్ జీలు), కాంట్రాక్టర్లకు, ఇంజ నీర్లకు సరైన ఎంపికగా నిలుస్తుం దని నీలేష్ సెర్వేకర్ తెలిపారు. టర్బో జెల్ వినియోగం వల్ల పాలిమర్లతో కూడుకున్న హైడ్రేషన్ మెట్రిక్స్ అనేది పటిష్టతను అందిస్తుందని వారు వెల్లడించారు.

పీఎంజేబీవై పథకంపై ప్రచారం అంతంతే..

- నీరుగారుతున్న పథకం లక్ష్యం
- రైతులకు అవగాహన కల్పించడంలో అధికారుల అలసత్వం

కౌతాళం, జూలై16, ప్రభాతవార్త;

కౌతాళం మండలంలో వ్యవసాయ అధికారుల అలసత్వం కారణంగా రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంజేబీవై) పథకం అందడం లేదు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో కురిసిన అరకొర వర్షాలకు రైతులు పత్తి, కంది, ఆముధం తదితర పంటలను సాగుచేసుకున్నారు. ప్రకృతి వైఫరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిని నష్టపోతే రైతులకు పీఎంజేబీవై పథకం ద్వారా ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. ప్రతియేటా ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటలకు పీఎంజేబీవై పథకం ద్వారా బ్యాంకుల్లో డీడీలు చెల్లించాల్సి ఉంటుంది. వ్యవసాయ అధికారులు బదిలీలంటూ కాలయాపన చేస్తూ రైతులకు ఈ పథకంపై అవగాహన కల్పించడం లేదు. ఇప్పటివరకు రైతులకు కేంద్ర ప్రభుత్వం పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై ఎటువంటి అవగాహన కార్యక్రమాలను వ్యవసాయ అధికారులు కల్పించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆదిలోనే ఈ పథకం నీరుగారిపోయేలా ఉందని పలువురు అధికారుల తీరుపై విమర్శిస్తున్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్సీ బీటీ నాయుడు

హాలహర్వి, జూలై16, ప్రభాతవార్త;

అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. బుధవారం మండలంలోని గూళ్యం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి పథకం నిధులు జమ అవుతున్నాయన్నారు. అలాగే వచ్చే నెలలో ఉచిత

బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాద్‌రెడ్డి, హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున, టీడీపీ నాయకులు వెంకటేష్, పూజారి మల్లన్న, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఒకే రోజు ఇద్దరు మహిళలు ప్రసవం

జూపాడుబంగ్లా, జూలై 16 ప్రభాతవార్త

ఒకప్పుడు ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు మాత్రమే జరిగేవి. కానీ ఇపుడు ఆ పరిస్థితి లేదు. ఎక్కువ శాతం వైద్యులు సిజేరియన్ ద్వారానే ప్రసవాలు చేస్తున్నారు. దీని ప్రభావం భవిష్యత్తులో తల్లుల ఆరోగ్యంపై పడనుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పినట్లు 15 శాతం సిజేరియన్లు అవసరమవుతాయని, అంతకు మించి కొన్ని ఆసుపత్రుల్లో 50-70 శాతం ఆపరేషన్లు చేస్తున్నారని పేర్కొంది. మంచి ముహూర్తాలకు పిల్లలను కనాలని, నొప్పి భరించక ఆపరేషన్ చేయాలని చాలా మంది వైద్యులను కోరుతున్నారు. మొదటి కాన్పు ఆపరేషన్ చేస్తే రెండో కాన్పుకు కూడా అదే పరిస్థితి. ఇది గుర్తించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తున్నాయి. జూపాడుబంగ్లా ప్రాఎజమిక ఆరోగ్య కేంద్రానికి ఎక్కువగా పేదలు వస్తుంటారు. ఇక్కడి వైద్యులు, సూపర్‌వైజర్లు చొరువతో (మంగళవారం రాత్రి)ఒకే రోజు రెండు సాధారణ ప్రసవాలు చేశారు. తరిగోపుల గ్రామానికి చెందిన మహాలక్ష్మి మగ బిడ్డకు, జూపాడుబంగ్లాకు చెందిన గౌతమి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. ఇద్దరు తల్లులు, వారి పిల్లలు క్షేమంగా ఉన్నారు. పుట్టిన పిల్లలకు వ్యాధి నిరోదక టికాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాధర్, డాక్టర్ సభలు మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ సూచనల మేరకు జూపాడుబంగ్లా

పిహెచ్‌సీకి వచ్చే గర్భిణీలకు సాధారణ ప్రసవాలతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. గర్భధారణ సమయం నుంచి ప్రసవమయ్యే వరకు వారిని శారీకంగా, మానసికంగా సిద్ధమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ప్రభుత్వాస్పత్రులంటే ప్రజల్లో చిన్న చూపు ఉందని వాటిని దూరం చేసుకోవాలన్నారు. ప్రభుత్వస్పత్రుల్లో కూడా మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రజలు అపోహలు వీడి ప్రభుత్వాస్పత్రిల్లో కాన్పులు చేయించుకుంటే తల్లి బిడ్డలు క్షేమంతో పాటు ఉచితంగా వైద్యసేవలను పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా పిహెచ్‌సీలో ప్రసవించిన మహిళలు మాట్లాడుతూ వైద్యులు సాధారణ ప్రసవాలు చేస్తామని చెప్పడంతో మొదట భయ పడ్డామన్నారు. కానీ డాక్టర్ సభ, నర్సులు పలు సూచనలు చేశారన్నారు. పురిటి నొప్పులు వస్తున్న సమయంలో ఏ విధంగా వ్యవహరించాలో చెప్పారన్నారు. వారి సూచనలతో ప్రసవం సుఖంగా జరిగిందన్నారు. ఈ సందర్భంగా కాన్పు చేయుటకు సహకరించిన డాక్టర్ సభకు, నర్సులు హరిప్రియ, వెంకట రమణమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు ప్రభావతి, అనుషాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు

వసుధ ఫౌండేషన్ సేవలు చిరస్మరణ్ణియం : బీసీ ఇందిరా రెడ్డి

: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ

బనగానపల్లె రూరల్ (జూలై 16) ప్రభాతవార్త:

వసుధ ఫౌండేషన్ సహకారంతో పేదరికంతో ఇబ్బందులు పడుతూ అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న రోగులను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించడం, పేదల ఆరోగ్యానికి భరోసా లాంటిదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలికసదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్ పర్సన్ బీసీ ఇందిరా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో బీసీ ఇందిరా రెడ్డి చేతుల మీదుగా ఏడు మందికి రూ.40,000/ విలువచేసే చెక్కులను పంపిణీ చేపట్టడం జరిగింది. సమాజానికి మంచి చేసేవారు ఆరోగ్యవంతులుగా జీవనం కొనసాగించాలని మంతెన వెంకటరామరాజు కుటుంబ సభ్యులతో పాటు టంగుటూరి శీనయ్య కుటుంబ సభ్యులు ఆరోగ్య వంతంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు అన్నారు. అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి ఆర్థిక భరోసా కల్పించడం వారికి మరింత ఆరోగ్యాన్ని కల్పించినట్లేనని బిసి ఇందిరా రెడ్డి చెప్పారు. చెరువుపల్లె గ్రామంలో మతిస్థిమితం సరిగాలేని యువకునికి ఆర్థిక సాయంబీసీ ఇందిరా రెడ్డి:మండలం లోని చెరువు పల్లె గ్రామంలోని మతిస్థిమితం సరిగాలేని యువకునికి ఆధార్ కార్డు లేక ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి అందక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించిన ఏపీ రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి తమ సొంత నిధులతో ప్రతినెల 3 వేల రూపాయలు నగదును గత మూడు సంవత్సరాలుగా అందించడం జరుగుతుందని, అయితే వసుధ ఫౌండేషన్ ద్వారా వారికి సహకారం అందించాలని టంగుటూరి శీనయ్య కు బీసీ ఇందిరా రెడ్డి సూచనలు ఇవ్వడం జరిగింది. వీలైన వరకు వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని శీనయ్య బీసీ ఇందిరా రెడ్డికి చెప్పడం జరిగింది. బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని దాదాపుగా బీసీ ఇందిరా రెడ్డి సొంత నిధులతో 7 మందికి పైగా ప్రతినెల ఆర్థిక సాయం చేస్తున్నట్లు వారు గుర్తు చేశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, బీసీ ఇందిరా రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపిన శీనయ్య:వసుధ ఫౌండేషన్ ద్వారా పార్టీలకు అతీతంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందిన వారికి వీలైనంత వరకు సహాయం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, బీసీ ఇందిరా రెడ్డి దంపతులు చెప్పడం జరిగిందని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని టంగుటూరు శీనయ్య తెలిపారు. వసుధ ఫౌండేషన్ ద్వారా సహాయమందిస్తున్న మంతెన వెంకట రామరాజు కి, పెండేకంటి రమణ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని శీనయ్య చెప్పారు. మునుముందు విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం నోటు పుస్తకాలు పంపిణీ చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్షిప్ వచ్చేలా ప్రయత్నం చేస్తామన్నారు. ప్రతినెల లక్ష రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీటీచర్ నాగరాజు:ప్రతినెల వసుధ ఫౌండేషన్ ద్వారా బనగా నపల్లె నియోజకవర్గం లోని లక్ష రూపాయలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేపట్టడం జరుగుతుందని, చికిత్స పొందిన వారు సరైన పత్రాలు తీసుకొస్తే వాటిని శీనయ్య సహకారంతో వసుధ ఫౌండేషన్ కు పంపడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో యనకండ్ల ఖాదర్, అవుకు మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి, యనకండ్ల మదన భూపాల్ రెడ్డి, తలారి హరి, రాంబాబు, హర్ష తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీ..

కర్నూలు, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి :

సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జి.కబర్థి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి దివాకర్, మరియు కర్నూలు బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి బుధవారం మధ్యవర్తిత్వం పై వన్ కే ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కర్నూలు న్యాయ సేవా సదన్ జిల్లా కోర్ట్ ప్రాంగణం నుండి మున్సిఫ్ కోర్ట్ మీదుగా అంబెడ్కర్ సర్కిల్ నుండి కొండారెడ్డి బురుజు వరకు సాగింది. జిల్లా జడ్జి గారు మాట్లాడుతు ప్రజలకు మీడియేషన్ వలన కలిగే లాభాలు అలాగే మీడియేషన్ ఉపయోగించి కేసులను త్వరగా ఎలా పరిష్కరించుతారో తెలియజేశారు. ఈ మీడియేషన్ ను ఉపయోగించుకుని ప్రజలు తమ కేసులను త్వరగా పరిష్కరించు కోవడానికి వీలవుతుందని తెలిపారు. ఈ ర్యాలీ లో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్,అదనపు జిల్లా జడ్జిలు,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, బార్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, శిక్షణ పొందిన మీడియేషన్ న్యాయవాదులు నాగశేషయ్య, యూ. వి. లక్ష్మి, ఉమాదేవి, ఆశ బాయి మరియు న్యాయవాదులు, ట్రైని న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలంటీర్స్ మరియు పోలీసులు పాల్గొన్నారు.

నగరానికి న్యూలుక్ తేవాలి..

- : మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్..
- : ఆగస్టు ఆఖరు నాటికి పార్కులను తీర్చిదిద్దాలి..
- : రహదారులపై ఎక్కడా గుంతలు కనిపించకూడదు..
- : ప్రగతి పనులు పూర్తి చేయడంలో జాప్యం తగదు

కర్నూలు, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి :

బుధవారం నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్ది న్యూ లుక్ తేవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన కమిషనర్ పి.విశ్వనాథపై ఉన్నతాధికారుల్లో మంచి అభిప్రాయం ఉందని, పనితీరు బాగుంటుందని మంత్రి కితాబిచ్చారు. విశాఖపట్నం తరహాలో నగరాన్ని తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తి అయిందని, ఇక మిగిలిన మూడున్నరేళ్ళలో, అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎట్టిపరిస్థితుల్లోనూ కాలయాపన చేయొద్దని స్పష్టం చేశారు. పనులకు భూమిపూజ చేసిన తర్వాత నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల పురోగతిపై మంత్రి ఆరా తీశారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని, పనులు పటిష్టంగా ఉండేందుకు ఇంకా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులను చేపట్టకుండా జాప్యం చేస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి జమ్మి చెట్టు వరకు హంద్రీ నది ఒడ్డున నిర్మిస్తున్న రహదారి పనులను వేగవంతం చేయాలని, బండ్ మరింత పటిష్టంగా ఉండేందుకు జలవనరుల శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముల మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంకుల నాణ్యత సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని, ఆగస్టు ఆఖరు నాటికి పార్కుల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారులపై ఎక్కడా గుంతలు కనబడకుండా ఎప్పటికప్పుడు పూడ్చడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డిసెంబర్ నాటికి 30 వేల మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ హాల్స్‌లలో ఉన్న సచివాలయాను ఖాళీ చేసి, వాటి పైకి తరలించడం లేదా మరోచోటికి మార్చే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారుల విస్తరణ పనులు జాప్యం చేయొద్దని, స్థలం కోల్పోయే బాధితులతో త్వరితగతిన మాట్లాడి నష్టపరిహారం అందించాలని, త్వరగా విస్తరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. వెండర్ జోన్లను సైతం ఆలస్యం చేయకుండా త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర్ణలత, మంజూర్ బాష, కార్పొరేటర్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.